





# INB TIMES

తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper



ప్రచురణ: , తెలంగాణ | సంపుటి : 03 | సంచిక 311 | ఎడిటర్ : జి.రాజేష్ | శనివారం 3 జనవరి 2025 | పేజీలు : 6 | వెల రూ. 4.00




# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

అమరావతి,జనవరి2(మెట్రో ఉదయం)

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో

➤ మిగతా 2వ పేజిలో..

# బీఆర్ఎస్ నాయకుల కళ్లలో..కడుపులో విషం

- మూసీ కాలుష్యం కంటే అదే ప్రమాదకరం
- ఫార్మా కంపెనీల వ్యర్థాలతో మూసీ కాలుష్యం.. మహిళలు గరరే దాల్చలేని దుస్థితి ఏర్పడింది
- మూసీ ప్రక్షాళన చేయాలో, వద్దో చెప్పాలి.. డీపీఆర్ సిద్ధమయ్యాక శాసనసభలో పెడతాం
- మూసీని నైట్ ఎకానమీగా మారుస్తాం.. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తయిన గాంధీ విగ్రహం
- నార్సింగ్‌లో శివాలయం, మసీదు, సిక్‌చావ్‌నీలో గురుద్వారా, ఉప్పల్‌లో మెదక్ లాంటి చర్చి కడ్తం
- గండిపేటకు 20 టీఎంసీల గోదావరి జలాలు తరలిస్తాం.. 365 రోజులూ మూసీలో మంచినీళ్లు
- లక్షలు, కోట్ల రూపాయలు పెట్టి సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు
- రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ బద్నాం.. మూసీ పునరుజ్జీవంపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 2 (మెట్రో ఉదయం)

మూసీలో కాలుష్యం కంటే బీఆర్ఎస్ నేతల కడుపులోనే ఎక్కువ విషం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మూసీ కాలుష్యమే ప్రమాదకరం అనుకుంటున్నామని, కానీ.. వారి కడుపులో ఉన్న విషం మూసీ కన్నా ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవంపై ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పేందుకు తాము ప్రయత్నిస్తుంటే.. విషం కక్కుతున్నారని ఆక్షేపించారు. గొప్ప ఉద్దేశంతో మూసీ ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని, ఇది నాలుగు నదుల అనుసంధానం అవుతుందని తెలిపారు. ఇందుకు ప్రపంచ స్థాయి కన్సల్టెన్సీల కోసం గ్లోబల్ టెండర్లు పిలిచామని, సింగపూర్‌కు చెందిన మూడు కంపెనీలకు బాధ్యతలు అప్పగించామని పేర్కొన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని నైట్ ఎకనామీగా మారుస్తామన్నారు. రియల్ ఎస్టేట్ అనేది ఒక ఇండస్ట్రీ అని, ఇండస్ట్రీకి వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. బాధ్యత నెరవేరుస్తున్న తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సీఎం మాట్లాడారు. “మూసీ పునరుజ్జీవంపై చర్చ జరగొద్దని, నిజాలు ప్రజలకు తెలియొద్దన్నది వారి ఉద్దేశం. కడుపు నిండా విషం.. వాళ్ల కళ్లలో చూడండి. కళ్లకు గనుక శక్తి ఉంటే, ఆ విషపు కళ్లతో చూస్తే.. మొత్తం కాలి బూడిదయ్యేటట్లు చూస్తున్నారు. ఆ విషాన్ని కప్పిపుచ్చడానికి అద్దాలు పెట్టుకున్నారు. అయినా ఆ విషపు చూపులు ప్రజలకు అర్థమవుతాయి” అని బీఆర్ఎస్ సభ్యులనుద్దేశించి సీఎం రేవంత్ అన్నారు. నగరాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

# గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
- వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2



# మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ

- వ్యయంపైనా గందరగోళ వ్యాఖ్యలు
- నిర్వాసితులకు అన్యాయం చేస్తే అడ్డుపడతాం
- బుల్‌డోజర్లను అడ్డుకుంటామన్న హరీష్ రావు

హైదరాబాద్,జనవరి2(మెట్రో ఉదయం)

మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు డబ్బులు

➤ మిగతా 2వ పేజిలో..





# ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

**తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు**

హైదరాబాద్,జనవరి2 (మెట్రో ఉదయం)

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్‌కి పంపనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం

➤ మిగతా 2వ పేజిలో..

# కెసిఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

- రేవంత్ భాష తీరు దారుణం
- కెసిఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జనవరి 2(మెట్రో ఉదయం)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్

➤ మిగతా 2వ పేజిలో..

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**డీజీపీ శివధర్ రెడ్డి ముందు ముఖ్య నేత బర్సే దేవా.. లొంగుబాటు**

హైదరాబాద్,జనవరి2 (మెట్రో ఉదయం)

మావోయిస్టు పార్టీకి మరో ఎదరుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది.

# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

➤ మొదటి పేజి తరువాయి

తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు




ఆదేశాలతో టీటీడీ ఛైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
- వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి2 తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్టకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.

త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారధిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారధిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారధిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. బ్లాక్ స్పాట్‌లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతి వేగాన్ని కట్టడి చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్ సేఫ్టీ మంత్‌పై లేఖ రాశారని ప్రస్తావించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు , తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ.1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

## కెసిఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

➤ మొదటి పేజి తరువాయి

రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్ రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

➤ మొదటి పేజి తరువాయి

కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

## 12న నింగిలోకి పీఎస్ఎల్వీ-సీ62

సూళ్లూరుపేట, జనవరి 2

బాహుబలి రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉగప్రహం బ్లూబర్డ్ ప్రయోగంతో గతేడాదిని ఘనంగా ముగించిన ఇస్రో.. కొత్త ఏడాది ఆరంభంలోనే మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది..! తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్-షార్ నుంచి ఈ నెల 12న పీఎసఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎస-ఎన్1ను కక్ష్యలోకి పంపనున్నారు. ఇప్పటికే షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక వద్దనున్న పీఎసఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ భవనం (పిఫ్) వద్ద రాకెట్ నాలుగు దశల అనుసంధాన పనులను శాస్త్రవేత్తలు పూర్తిచేసి లాంచ్‌ప్యాడ్ దగ్గరున్న ఎంఎసటీ టవర్ వద్దకు చేర్చారు. ఈ నెల 12న ఉదయం 10.17 గంటలకు దీన్ని ప్రయోగించే అవకాశం ఉంది. మొదట 10న ప్రయోగించాలని భావించినా, సాంకేతిక కారణాలతో 12కు వాయిదా పడింది. ఈ రాకెట్ నాలుగో దశలో స్పెయిన్ చెందిన స్పానిష్ స్టార్టప్ ఆర్బిటల్ పారాడైమ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25కిలోల కెస్ట్రెల్ ఇనీషియల్ డెమాన్‌స్ట్రేటర్ (కేఐడీ) క్యాప్సూల్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు. దీంతోపాటు మరో 18 రకాల పేలోడ్స్‌ను కూడా ఈ రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపనున్నట్లు ఇస్రో వర్గాల సమాచారం.

## మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ

➤ మొదటి పేజి తరువాయి

ఎక్కడి నుంచి తెస్తున్నారని అడిగారు. ఒకసారి లక్ష కోట్లు అన్నారని.. మరోసారి లక్షన్నర కోట్లు అన్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు ఒరిజినల్ వ్యయమెంత అని నిలదీశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కూల్చివేశారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులందరికీ ఇండ్లు ఇచ్చారా అని అడిగారు. ప్రాజెక్టు కోసం ఎంత ప్రైవేటు భూమిని సేకరిస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.14.50 లక్షల చొప్పున నిర్వాసితులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాగే 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మరి నిర్వాసితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీలోకి నీళ్లు తీసుకొస్తామని మంత్రి చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. రెండున్నర టీఎంసీల గోదావరి జలాలను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ నుంచి తీసుకొస్తున్నారా? లేదా గాలిలో నుంచా అని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు ఎంత ఖర్చు పెట్టాలని ప్రభుత్వం అనుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. మూసీలోకి మురుగునీరు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో 30కి పైగా ఎస్టీపీలు నిర్మించామని, వికారాబాద్‌లో కూడా ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు. కానీ అవి ఇప్పుడు పనిచేయడం లేదన్నారు. ఇటీవల వచ్చిన మూసీ వరదలపైనా హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. అసలు జంట జలాశయాల్లోకి ఎంత వరద నీరు వస్తుందో తెలుసా అని ప్రశ్నించారు. ఒకేసారి ఉద్దేశపూర్వకంగా జలాశయాల గేట్లు ఎత్తారా అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇండ్లను ముంచడానికే గేట్లు తెరిచారా అని అడిగారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నాయకుల కళ్లలో..కడుపులో విషం

➤ మొదటి పేజి తరువాయి

అభివ ృద్ధి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. "మూసీ ప్రక్షాళన చేయాలా? వద్దా? ఒక్క మాటలో చెప్పండి. ఆపై తెలంగాణ ప్రజలు నిర?యం తీసుకుంటారు" అని వ్యాఖ్యానించారు.

### నిర్వాసితులందరినీ ఆదుకుంటాం..

నగరమంతా రాత్రి 9గంటలకు నిద్రపోతే.. ఆ సమయం నుంచి ఉదయం 6 గంటల దాకా మూసీ పరివాహకంలో నైట్ ఎకానమీని రివైవల్ చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. ఈ ప్రాజెక్టులో భూములు/ఇళ్లు కోల్పోయే ప్రతి వారికీ నష్టపరిహారం చెల్లిస్తామని, బ్రహ్మాండమైన కాలనీలు కట్టిస్తామని చెప్పారు. దిక్కులేనోళ్లే మూసీ పక్కన ఇళ్లు కట్టుకుంటారని, మూసీలో ఉన్న దోమలు, అక్కడి వాతావరణం, శవాలు కొట్టుకొస్తుంటే ఎవరైనా అక్కడ ఉండాలనుకుంటారా? ఏ పేదలైనా ఉండాలనుకుంటారా? అని అన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో మంచి ఇళ్లు కట్టించి.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తాము చెబుతుంటే.. అలా వద్దని, పేదలు అక్కడే ఉండాలని చెబుతున్నారని తప్పుబట్టారు. ఇప్పుడు అడ్డంగా పడుకుంటామని అంటున్నవారు వర్షాలు వచ్చినప్పుడు అక్కడికి వెళ్లి ఎందుకు పడుకోలేదని ప్రశ్నించారు. "రానున్న ఐదేళ్లలో హైదరాబాద్ నగరంలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటుంటే.. రూ.1.5 లక్షల కాంట్రాక్ట్ ఇచ్చేశారని, రేవంత్‌రెడ్డి రూ.25 వేల కోట్లు కమీషన్ తీసుకున్నాడని అంటున్నారు. ఎంతసేపూ వాళ్లలాగే మేం ఉంటామని అనుకుంటున్నారు. కాంట్రాక్టులు ఇచ్చుడు, కమీషన్లు కొట్టుడు, లిఫ్టులు పెట్టుడు, ఇళ్లలో కనకవర్షం కురిపించుకునుడు.. జన్వాడ, మొయినాబాద్‌లో ఫామ్‌హౌసలు కట్టుకొనుడు.. ఇంతకుమించి మీరు చేసిందేముంది? మా గురించి మాట్లాడే అర్హత మీకెక్కడిది?" అంటూ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.

### డీపీఆర్ వచ్చేదాకా అంచనా వ్యయం చెప్పలేం..

డీపీఆర్‌ను కన్సల్టెంట్ ఇచ్చేదాకా అంచనా వ్యయం చెప్పలేమని సీఎం రేవంత్ అన్నారు. ఎందుక ంటే తాము 80 వేల పుస్తకాలు చదవలేదని, అంత నాలెడ్జ్ తమకు లేదని. అలా దొంగతనాలు చేయలేమని వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవ పథకంలో భాగంగా మంచిరేవుల వద్ద ఉన్న 850 ఏళ్ల కిందటి కాకతీయుల నాటి శివాలయాన్ని మళ్లీ నిర్మిస్తామని చెప్పారు. ఆ పక్కనే మక్కా మసీదు ఉన్నచోట అంతర్జాతీయ స్థాయిలో మసీదు కడతామని, సిక్ చావనీ వద్ద గురుద్వారా, ఉప్పల్‌లో మెదక్ లాంటి చర్చి కడతామని అన్నారు. అంతర్జాతీయ స్థాయి వ్యాపార కేంద్రాలను అభివ ృద్ధి చేస్తామని వీటన్నింటికీ ప్రణాళికలు చేస్తున్నామని ప్రకటించారు. ఇంకో ఏడాదిపాటు కష్టపడితే మరింత కొలిక్కి వస్తుందని, ఆ తర్వాత మొత్తం డీపీఆర్ సిద్ధమవుతుందని వెల్లడించారు. డీపీఆర్ చేతికి వచ్చాక శాసనసభలో పెడతామని, అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. "మూసా, ఈసీ, గోదావరి, క ృషా? నదుల అనుసంధానం జరగాల్సిన సమయం వచ్చింది. గాంధీ సరోవర్ కోసం 200 ఎకరాల భూమిని కేంద్రాన్ని అడిగాం. 55 ఎకరాలు తక్షణమే ఇస్తామని రాజ్‌నాథ్‌సింగ్ చెప్పారు. మరో 50 ఎకరాలు ఇచ్చేందుకు రక్షణ శాఖ అధికారుల కమిటీని పంపించారు. ఆ కమిటీ పరిశీలన తర్వాత భూముల కేటాయింపు జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వంతో సయోధ్య పెట్టుకుంటున్నది మీలాగా కేసుల నుంచి తప్పించుకోవడానికి కాదు. గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలంతా దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిరావాలి" అని సీఎం అన్నారు.

### ఎమ్మెల్యేలందరికీ పీపీటీ ఇస్తాం..

మూసీ పునరుజ్జీవ పథకం విషయంలో ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో ఉందని, ఇందులో ఎలాంటి రహస్యం లేదని రేవంత్ తెలిపారు. "మీ సూచనలు, సలహాలు ఇవ్వడి. డీపీఆర్ సిద్ధమయ్యాక సీఎం కార్యాలయంలో ఎమ్మెల్యేలందరినీ పిలిచి.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం. మన నగరాన్ని మన మే అభివ ృద్ధి చేద్దాం. సంస్క ృతిని, నదులను కాపాడుకోవడం, పెట్టుబడులను ఆకర్షించడం ప్రభుత్వ కార్యక్రమంగా ఉంది. కావాలంటే సూచనలు ఇవ్వడానికి కడుపులో విషాన్ని కొంత తగ్గించుకోండి. మందు లేకపోతే... వీళ్లందరినీ వికారాబాద్ తీసుకెళ్లి... బాగు చేయిద్దాం" అని రేవంత్ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణ జరుగుతుందని, 55 శాతం జనాభా పట్టణాల్లో నివాసం ఉంటున్నారని తెలిపారు. రాబోయే 20 ఏళ్లలో 75 శాతానికి పట్టణ జనాభా పెరగనుందన్నారు. రాష్ట్ర జనాభా 3.78 కోట్లుగా ఉంటే.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల 1.34 కోట్ల జనాభా నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచమంతా నగరాల విస్తరణ జరుగుతోందని, రానున్న రోజుల్లో ఔటర్ లోపల రాష్ట్రంలోని మూడో వంతు జనాభా నివాసం ఉంటుందని అన్నారు.

### ఫామ్‌హౌసల డ్రైనేజీలు కూడా గండిపేటలోకే!

వారసత్వంగా వచ్చిన జల వనరులను కాపాడుకోకుండా నాలాల కబ్జాలకు పాల్పడ్డారని సీఎం ఆరోపించారు. వాటిపై ఫామ్‌హౌసలు కట్టి వాటి నుంచి వచ్చే మురికి నీటినీ ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లలోకి వదులుతున్నారని తెలిపారు. లక్షలాది మంది తాగే మంచినీటిని కలుషితం చేస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. "జన్వాడలో, మొయినాబాద్‌లో ఫామ్‌హౌసలు కట్టుకున్న ఆగర్శ్రీమంతులు నాపై సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సోషల్ మీడియా ద్వారా బద్‌నాం చేశారు. మంచి సంకల్పంతో పనిచేస్తున్న ప్రభుత్వం ఎన్ని విమర్శలు వచ్చినా ఆక్రమణల్ని తొలగిస్తూ ముందుకు సాగుతుంది" అని రేవంత్ అన్నారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మాణంతో సుమారు 60 వేల కుటుంబాలను తరలించారని గుర్తు చేశారు. యూపీలో గంగానది ప్రక్షాళన చేశారని, ఢిల్లీ ఎన్నికల్లో యమునా నది ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చి బీజేపీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.

# ప్రజల వద్దకే పింఛన్లు...

## ఇది మంచి ప్రభుత్వం...

ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, జనవరి 2....



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పింఛన్ల లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందుతున్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు.పింఛన్లు ఇచ్చే రోజు సెలవు దినం అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేస్తున్నారని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అందుబాటులో లేని లబ్ధిదారులకు ఫోన్ చేసి మరీ వారు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారు. గోకవరం మండలం ఇటికాయలపల్లి గ్రామానికి చెందిన తణుకు ఆదిలక్ష్మి అనారోగ్యం కారణంగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోపర్తి వెంకట క ృషా?రావు ఆదేశాలతో ఇటికాయలపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కడవల హరీష్ ఆమెకు ఆసుపత్రి వద్దకు వెళ్లి పింఛన్ అందజేశారు. ఆసుపత్రిలో ఉన్న తన వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా పింఛన్ రూ.4000/- లు అందజేయడం పట్ల తణుకు ఆదిలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వం అంటూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి కొనియాడారు....

# మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్త..

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జనవరి 2



నైలాన్ "చైనీస్" మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మ ృత్యవకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ %--% చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది.

చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ఫైబర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర?ం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది.

మూగజీవాలకూ ముప్పే..

మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మ ృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత ద ృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి.

సైబరాబాద్ పోలీసుల సూచనలు

- చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దు.
- కాటన్ దారాలనే ఉపయోగించాలి.
- చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని గుర్తుంచుకోవాలి.
- ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మిద్దె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి.
- పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి.
- రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయకూడదు.
- విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం.
- విస్త ృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి.
- ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు.
- రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్ఎమ్ సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి.
- తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి.
- చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.
- వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి.
- చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు.
- చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.
- చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలి.





# పేకాట, కోడిపందాలపై పోలీసులు దాడులు..

ఐ ఎన్ బి టైమ్స్,గోకవరం ప్రతినిధి, జనవరి 2..


గోకవరం మండలం ఇటికాయలపల్లి, రంప ఎర్రంపాలెం గ్రామాల్లో జూద క్రీడలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో గోకవరం పోలీసులు దాడులు నిర్వహించారు.కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో గోకవరం ఎస్సై వి.ఎన్.వి పవన్ కుమార్ మరియు ఉమెన్ ఎస్సై బి.నాగమణి దాడులు చేసి, పదిమందిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారి వద్దనుండి రూ.13000/- లు నగదు, రెండు కోళ్లు, రెండు కోడి కత్తులు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.మండలంలో కోడిపందాలకు, జూద క్రీడలకు తావు లేదని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించమని పోలీసులు అన్నారు. కోడి పందాలు, గుండాట, బొమ్మ బొరుసు, పేకాట వంటి వాటిని నిర్వహించినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జైలుకు కూడా పంపించడం జరుగుతుందని గోకవరం ఎస్సై వి ఎన్ వి పవన్ కుమార్ హెచ్చరించారు....

# ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడికొండ కుమార్

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి జనవరి 2



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచి వాలయంలో మేడికొండ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడికొండ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏలాంటి పరిస్థితుల్లో ఉన్న పార్టీని విడలేదని, పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు క ృషి చేస్తూ, కార్యకర్తలు అందరిని ఏకతాటిపై తీసుకోని వచ్చి పార్టీ చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గల ఏ ఒక్క డివిజన్ కైనా సరే కార్పొరేటర్ గా రానున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.



# అమరావతి పనుల్లో.. స్పీడప్

## పంపింగ్ స్టేషన్-2 పనులకు టెండర్ల ఖరారు

- ఉండవల్లి వద్ద పంపింగ్ స్టేషన్-2 నిర్మాణం
- మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాకు నిర్మాణ పనుల అప్పగింత
- రాజధాని ప్రాంతంలో నీటి ముంపు ఏర్పడకుండా ఉండటమే ప్రాజెక్టు లక్ష్యం

**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశ గా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలో భారీ వర్షా లు కురిసినప్పుడు, నీరు నిల్వలు ఏర్పడకుండా ఉండేందుకు చేపడుతున్న వరద నియంత్రణ చర్యల్లో భాగంగా, ఉండవల్లి గ్రామం వద్ద 'పంపింగ్ స్టేషన్ 2' నిర్మాణానికి టెండర్లను ప్రభుత్వం ఖరారు చేసింది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును జోన్ 8 పరిధిలో నిర్మించనున్నారు. ఈ పంపింగ్ స్టేషన్ ద్వారా వరదల సమ యంలో సుమారు 8,400 క్యూసెక్కుల నీటిని కృష్ణా నదిలోకి పంపించేలాడిజైన్ చేశారు. వర్షా కాలంలో రాజధాని ప్రాంతంలో నీటి ముంపు ఏర్పడకుండా ముందస్తు రక్షణ కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.**

- అమరావతి

### సర్వే, డిజైన్, ఆపరేషన్ బాధ్యతలు..

ఈ పనులకు సంబంధించిన టెండర్లలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా (MEIL) సంస్థ L1 బిడ్‌గా నిలవడంతో, ఆ సంస్థకే ప్రాజెక్టు బాధ్యతలను అప్పగిస్తూ ADCL నిర్ణయం తీసుకుంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా ఆమోదం తెలిపింది. మొత్తం రూ.443.76 కోట్ల అంచనా వ్యయంతో ఈ పంపింగ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. ప్రాజెక్టులో భాగంగా కేవలం నిర్మాణమే కాకుండా, సర్వే, డిజైన్, అలాగే నిర్మాణం పూర్తయిన తర్వాత 15 ఏళ్ల పాటు నిర్వహణ, ఆపరేషన్ బాధ్యతలు కూడా MEIL సంస్థే చూసుకోనుంది. దీని వల్ల దీర్ఘకాలికంగా వరద నియంత్రణ వ్యవస్థ సక్రమంగా పనిచేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (CRDA)తో పాటు ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ సహకారంతో సమీకరించనున్నారు.

### పనులు ఆలస్యం కాకుండా..

రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా ఈ నిధులను వినియోగించనున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో, పనులు ఆలస్యం కాకుండా వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు. అమరావతిలో వరద నియంత్రణకు ఇది అత్యంత కీలకమైన ప్రాజెక్టుగా అధికారులు భావిస్తున్నారు. పంపింగ్ స్టేషన్-2 పూర్తయితే, వర్షాకాలంలో రాజధాని ప్రాంతంలో నీటి ముంపు సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, కృష్ణా నదిలోకి వరద నీటిని సురక్షితంగా మళ్లించేందుకు బలమైన వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. రాజధాని నిర్మాణంలో ఇప్పటికే కొనసాగుతున్న మౌలిక వసతులకు ఈ ప్రాజెక్టు మరింత బలాన్ని చేకూర్చనుంది.

# పేకాట, కోడిపందాలపై నిఘా

- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
- పలు ప్రాంతాల్లో పోలీసుల దాడులు
- పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం



సంక్రాంతి పండుగ వేళ జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిసారించింది. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం రాత్రి వేళ ముమ్మర తనిఖీలు నిర్వహించటంతో పాటు కోడిపందాలు, పేకాట శిబిరాలపై దాడులు చేపట్టారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న క్రమంలో కోడిపందాల శిబిరాలు ఏర్పాటు చేయ కుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. డిసెంబరు 31, జనవరి 1వ తేదీన సైతం రాత్రి వేళల్లో గట్టి బందోబస్తును నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టారు. నిఘా నేత్రాల పర్యవేక్షణలో అడుగడుగునా జిల్లాను పోలీసులు స్వాధీనంలో తీసుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలంలో పేకాట శిబిరంపై దాడి చేసి భారీ నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట శిబిరంలో 8 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.2.20 లక్షల నగదు స్వాధీనం చేసుకోవటం ఆశ్చర్యం. జిల్లా వ్యాప్తంగా కోడిపందాల బరులు నిర్వహిస్తారనే అనుమానం ఉన్న చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీస కోవటం జరుగుతుందని తెలిపారు. కావటం జరుగుతుందని తెలిపారు

# ప్రైవేట్ బస్సు బోల్తా

- ఆరుగురికి తీవ్ర గాయాలు
- నంద్యాల జిల్లాలో ఘటన



నంద్యాల

నంద్యాల చిత్తూరు జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం నంద్యాల దగ్గర చాబోలు మెట్ట వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది.. అతి స్పీడుతో రావటంతో ఈ ప్రమాదం సంభవించిది. హైవేపై కొంతమంది ఆకతాయిలు పెద్దపెద్ద బండ రాళ్లు పెట్టడంతో వాటిని తప్పించబోయి స్కిడ్ అయింది.ఈ ప్రమాదం లో 6 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. వీటిలో 6 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.నంద్యాల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# పాతాళ గంగలో చిరుత సంచారం

- సీసీ కెమెరాల్లో చీతా జాడలు
- భక్తులు అప్రమత్తంగా ఉండాలి
- అటవీశాఖ అధికారులు హెచ్చరిక



నంద్యాల

:నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రా జెక్టు పాతాళ గంగ సమీపంలో శుక్రవారం ఓ ఇంటిలోకి చిరుత ప్రవేశించిన సంఘటన ప్రజల ను భయాందోళనకు గురిచే స్తోంది. పాతాళగంగ సమీపంలో పూజారి ఇంటిలో అర్ధరాత్రి ప్రవేశించడం సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. వారం రోజు ల క్రితం ఓ పెద్దపులి పాతాళగంగలోని నదిని ఈదుకుంటూ అవతలి ఒడ్డుకు చేరిన చేరింది. మళ్లీ పాతాళగంగ సమీపంలోని ఇండ్లలో చిరుత కనిపించటం అక్కడ ఉన్న వారిలో భయాన్ని రేకెత్తిస్తోంది. ఈ విషయాన్ని స్థానికులు ఫారెస్ట్ అధికారులకు తెలిపారు. దీంతో ఆలయ అధికారులు ఫారెస్ట్ అధిఆరులు భక్తులను అప్రమత్తం చేశారు. పాతాళ గంగలో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు తెలిపారు

# ఉపాధి పేరు మార్పుపై ఉద్యమం

- 5 నుంచి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు
- జిల్లాలో పర్యటించనున్న పార్టీ నాయకులు

చిత్తూరు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా భారీ నిరసనలకు సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ, కూలీల హక్కులను కాలరాస్తోందన్న ఆరోపణలతో జనవరి 5వ తేదీ నుంచి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డిసిసి అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ ప్రకటించారు. ఈ కార్యక్రమాలు కేవలం రాజకీయ నిరసనగా కాకుండా, గ్రామీణ కార్మికుల జీవన హక్కుల కోసం సాగించే ఉద్యమంగా ఉంటాయని పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ఈ జిల్లావ్యాప్త కార్యాచరణను రూపొందించినట్లు వెల్లడించారు. మహాత్మా గాంధీ పేరుతో అమలవుతున్న ఉపాధి హామీ పథకం పేరు మార్పు అనేది కేవలం నామమాత్రమైన అంశం కాదని, అది గాంధీజీ సిద్ధాంతాలు, గ్రామీణ పేదల హక్కులపై కేంద్రం చేస్తున్న దాడిగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని ఆయన తెలిపారు. కూలీలకు ఉపాధి, గౌరవం, భద్రత కల్పించిన ఈ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.

# రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్స్

## ప్రారంభించిన ఎమ్మెల్యే రాము



గుడివాడ

గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గత ప్రభుత్వం తప్పులతో ముద్రించిన పాస్ పుస్తకాల స్థానంలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. గుడివాడ మండలం సిద్ధాంతం గ్రామంలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి యజమాన్యపు హక్కు , పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో రాముతో పాటు విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేసినేని చిన్ని రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.

# కోనసీమ కలెక్టర్‌కు తప్పిన ప్రమాదం

## బోటులో వెళ్తుండగా బోల్తా

- నీటిలోపడిపోయిన కలెక్టర్
- లైఫ్ జాకెట్ వేసుకోవడంతో సేఫ్

అమలాపురం,

అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం ఆత్రేయపురం మండలం పులిదిండి వద్ద డ్రాగన్ పడవ పోటీల ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బోట్‌పై ఆయన వెళ్తుండగా.. అది అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ నీటిలో పడిపోయారు. లైఫ్ జాకెట్ వేసుకోవడంతో ఈ ప్రమాదం నుంచి ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం.. కలెక్టర్ మహేశ్ కుమార్‌ను మరో బోట్‌లో మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. ఆ తర్వాత యథావిధిగా అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ మీనా, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు పాల్గొన్నారు.





# ఇరాన్‌లో జెన్ జెడ్ ఉద్యమం

- సుప్రీం లీడర్ ఖమేనీకి వ్యతిరేకంగా నిరసనలు
- అణచివేసేందుకు రంగంలో సైన్యం
- కాల్పుల ఘటనలో ఆరుగురు మృతి
- ఉధృతమవుతున్న ఉద్యమ సెగలు

**న్యూ ఢిల్లీ,**
ఈమధ్యకాలంలో జెన్ జడ్ ఆందోళనలు అధికార ప్రభుత్వాలకు వణుకుపుట్టిస్తున్నాయి. ఇటీవల శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో చెలరేగిన నిరసనలు ప్రభుత్వాలనే మార్చేశాయి. తాజాగా ఇరాన్‌లో కూడా జెన్ జడ్ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, కరెన్సీ విలువ పడిపోవడంతో అక్కడి ప్రజలు రోడ్లపైకి వచ్చారు. ముందుగా దేశరాజధాని టెహ్రాన్‌లో ఈ నిరసనలు ప్రారంభం కాగా ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించాయి. ఆర్థిక సంక్షోభంతో ఇరాన్ సెంట్రల్ బ్యాంకు గవర్నర్ కూడా రాజీనామా చేశారు. ఆరు రోజులుగా అక్కడ నిరసనలు జరుగుతున్నాయి. పలుచోట్ల ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్‌లు ప్రయోగిస్తున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు ప్రభుత్వం ఆందోళనకారులను చర్చలకు పిలిచింది. కానీ ప్రయోజనం లేదు. ఏకంగా 10 యూనివర్సిటీల విద్యార్థులు ఈ ఆందోళనల్లో పాల్గొంటున్నారు. సుప్రీం లీడర్ ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. నియంతలకు మరణశిక్ష విధించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రస్తుతం తీవ్ర రూపం దాల్చాయి. షియా మతాధికారుల కోట అయిన కోమ్‌కు చేరుకున్నాయి. దీంతో భద్రతా దళాలు అడ్డుకునేందుకు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఆరుగురు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకారులు ఆందోళనలు చేపట్టారు. ప్రస్తుతం డజన్ల కొద్ది నగరాల్లో నిరసనలు వ్యాప్తి చెందాయి. టెహ్రాన్, మషద్, ఇస్ఫహాన్, లోరెస్తాన్, ఖుజెస్తాన్ వంటి నగరాల్లో ఆందోళనలు ఉధృతం అయ్యాయి. అయతుల్లా ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. భద్రతా సిబ్బందితో నిరసనకారులు ఘర్షణకు దిగారు. ప్రస్తుతం నిరసనలకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**40 శాతానికి చేరిన ద్రవ్యోల్బణం**

ఇరాన్‌లో ప్రస్తుతం ద్రవ్యోల్బణం ఏకంగా 40 శాతానికి చేరింది. దీంతో నిత్యావసర ధరలు అమాంతం పెరిగిపోయాయి. బుధవారం నాటికి ఒక అమెరికన్ డాలరు విలువ ఏకంగా 1.38 మిలియన్ రియాల్స్‌గా ఉండటం గమనార్హం. 2022లో సెంట్రల్ బ్యాంకు గవర్నర్ మహమ్మద్ రెజా ఫర్జీన్ బాధ్యతలు చేపట్టినప్పుడు ఆ కరెన్సీ విలువ 4,30,000గా ఉండేది. మూడేళ్లలోనే దాని విలువ భారీగా పతనం అయ్యింది. ఈ క్రమంలోనే అక్కడి ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. పాశ్చత్య దేశాల ఆంక్షలు కూడా ఇరాన్ ఈ పరిస్థితికి దిగజారిపోవడానికి కారణం అయ్యాయి. మరోవైపు ఇరాన్ ప్రభుత్వం 2026 బడ్జెట్‌లో పన్నును 62 శాతానికి పెంచేసింది. ద్రవ్యోల్బణాన్ని కూడా 50 శాతం అంచనా వేసింది. ఇలా చేయడం ప్రజలను దోచుకోవడమేనని విమర్శలు వస్తున్నాయి. ఆర్థిక సంక్షోభంతో ప్రజలు ఇన్నాళ్లు దాచుకున్న డబ్బులు అవలీలగా ఖర్చయిపోతున్నాయి. ప్రస్తుతం ఆహారం, ఔషధాలు కొనలేని పరిస్థితులు వచ్చాయి. మరోవైపు తాగునీరు, విద్యుత్ సరఫరాల్లో కూడా తరచుగా అంతరాయాలు జరుగుతున్నాయి. పేదలకే కాకుండా పట్టణాల్లో ఉండే మధ్య తరగతి ప్రజలు కూడా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రజలపై అణిచివేత**

ఇరాన్ ప్రభుత్వం కూడా ఆందోళనకారులతో చర్చలు జరుపేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అలాగే నిరసనాకారులను అణిచివేసేందుకు రెడీ అవుతోంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తగిన విధంగా స్పందిస్తామని ఇరాన్ ప్రాసిక్యూటర్ జనరల్ మహమ్మద్ మోవహెది ఆజాద్ హెచ్చరికలు జారీ చేశారు. శాంతియుతంగా ఆందోళనలు చేస్తే ఇబ్బంది లేదని అన్నారు. మరోవైపు ఇరాన్‌లో జరుగుతున్న ఆందోళనల వెనుక విదేశీ నిఘా సంస్థల పాత్ర ఉందని ప్రభుత్వ వర్గాలు ఆరోపణలు చేస్తున్నాయి.



# 9 కిలోమీటర్ల జర్నీ
## రెండున్నర గంటల సమయం

- రైలు ప్రయాణికుల ఆందోళన
- రైల్వేలో కొత్తగా ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ
- లోపం కారణంగా గంటల తరబడి నిలిచిపోయిన రైళ్లు
- ఆందోళనకు దిగిన ప్రయాణికులు.. సిబ్బందితో వాగ్వివాదం
- దిద్దుబాటు చర్యలు చేపట్టిన రైల్వే అధికారులు

**న్యూఢిల్లీ,** : రైల్వే ట్రాఫిక్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రవేశపెట్టిన ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ బీహార్‌లోని సమస్తిపూర్-బరౌనీ రైల్వే సెక్షన్‌లో ప్రయాణికులకు శాపంగా మారింది. సమస్తిపూర్ నుంచి కటిహార్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు (63308) కేవలం 9 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేయడానికి దాదాపు రెండున్నర గంటల సమయం తీసుకుంది. మధ్యాహ్నం 12:55 గంటలకు సమస్తిపూర్‌లో బయలుదేరిన ఈ రైలు, షెడ్యూల్ ప్రకారం 1:05 గంటలకు ఉజియార్‌పూర్ చేరుకోవాల్సి ఉండగా, పదే పదే సిగ్నల్స్ వద్ద ఆగుతూ మధ్యాహ్నం 3:38 గంటలకు చేరుకుంది. ఆటోమేటిక్ సిగ్నల్స్ వద్ద రైలు పదే పదే ఆగడంతో విసిగిపోయిన ప్రయాణికులు ఔటర్ సిగ్నల్ వద్ద దిగి నిరసన వ్యక్తం చేశారు. రైలు డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. కటిహార్ ప్యాసింజర్‌తో పాటు న్యూఢిల్లీ-బరౌనీ స్పెషల్, గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్, మూడు గూడ్స్ రైళ్లు కూడా అదే సెక్షన్‌లో గంటల తరబడి నిలిచిపోయాయి. రైళ్లు నిలిచిపోయిన సమయంలో రైల్వే అధికారుల నుంచి సరైన సమాచారం అందడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

**సమన్వయం లేకపోవడంతోనే..**

రైల్వే కంట్రోల్ రూమ్ నుంచి సరైన సమన్వయం లేకపోవడం, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని రైలు సిబ్బంది చెబుతున్నారు. ఈ సమస్యపై సమస్తిపూర్ డివిజనల్ రైల్వే మేనేజర్ జ్యోతి ప్రకాష్ మిశ్రా స్పందిస్తూ.. ఈ ప్రాంతం సోన్పూర్ రైల్వే డివిజన్ పరిధిలోకి వస్తుందని, లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అప్ లైన్‌లో సమస్యలు పరిష్కారమయ్యాయని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# మావోయిస్ట్ కీలక నేత లొంగుబాటు


- పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్ బర్సే దేవ సరెండర్
- తెలంగాణ డీజీపీ ముందు ఆయుధాల అప్పగింత
- అతడితో పాటు మరో కీలక సభ్యుడు కూడా



**హైదరాబాద్,** : మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ . తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు.

**గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా..**

మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా... అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్ట్రీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. బర్సే దేవాను శనివారం మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది.



**వీసా ఇంటర్వ్యూలు వాయిదాతో**

హెచ్ 1బీ వీసా విధానానికి ట్రంప్ ప్రభుత్వం భారీ మార్పులు చేయడంతో అనేక అమెరికా సంస్థలు ఇక్కట్ల పాలవుతున్నాయి. వీసా జారీకి ముందు అభ్యర్థుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వీసా రెన్యూవల్స్‌కు సంబంధించిన అపాయింట్ మెంట్ డేట్స్ జూన్ వరకూ వాయిదాపడ్డాయి. దీంతో, అమెరికాను వీడొద్దంటూ గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు తమ హెచ్ 1బీ వీసా ఉద్యోగులకు సూచించాయి.

# ఐటి ఉద్యోగులకు ఊరట

- వర్క్ ఫ్రం హోంకు అనుమతి
- వీసా స్టాంపింగ్ వచ్చి చిక్కుకున్న ఉద్యోగులు
- అమెజాన్ నిర్ణయంతో ఊపిరి పీల్చుకున్న టెక్ స్టాఫ్

**న్యూ ఢిల్లీ,**
వీసా ఇంటర్వ్యూ అపాయింట్ మెంట్స్‌లో జాప్యం కారణంగా భారత్‌లో ఉండిపోయిన తమ హెచ్ 1బీ ఉద్యోగులు అమెజాన్ గుడ్ న్యూస్ చెప్పింది. మార్చి వరకూ వారికి వర్క్ ఫ్రమ్ హోమ్‌ను అనుమతిస్తున్నట్టు తెలిపింది. ఉద్యోగులు ఆఫీసుకు తప్పనిసరిగా రావాలని మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు స్పష్టం చేసిన తరుణంలో అమెజాన్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం .ఈ విషయాన్ని అంతర్గత ప్రకటనలో అమెజాన్ ఈ విషయాన్ని వెల్లడించింది. డిసెంబర్ 13 మొదలు భారత్‌లో వీసా అపాయింట్ మెంట్ రీషెడ్యూలింగ్ కోసం వేచి చూస్తున్న హెచ్ 1బీ వీసాదారులను వర్క్ ఫ్రమ్ హోమ్‌కు అనుమతిస్తున్నట్టు తెలిపింది. మార్చి 2 వరకూ వారికి ఈ వెసులుబాటు ఉంటుందని తెలిపింది. అయితే.. వారి కార్యకలాపాలపై కొన్ని పరిమితులు కూడా విధించింది అమెజాన్. కస్టమర్లతో చర్చలు, కోడింగ్, వ్యూహాత్మక నిర్ణయాలు ఏవీ తీసుకోవడానికి వీల్లేదని తెలిపింది. కోడింగ్‌కు సంబంధించి సమస్యల పరిష్కారం, టెస్టింగ్ వంటివి చేపట్టేందుకు వారికి అనుమతి లేదు. అంతేకాకుండా, భారత్‌లో ఉన్న సమయంలో వారెవరూ ఇక్కడి అమెజాన్ సంస్థలకు వెళ్లకూడదు. ఇక మార్చి 2 తరువాత వీసా అపాయింట్ మెంట్స్ ఉన్న వారిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## స్వీట్ ఇస్తానని పిలిచి
# ప్రియుడిపై వివాహిత దాడి

**క్రైం బ్యూరో,** : ముంబైలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడన్న కోపంతో ఓ వివాహిత తన ప్రియుడి మర్మాంగంపై కత్తితో దాడి చేసింది. న్యూ ఇయర్ స్వీట్స్ ఇస్తానని నమ్మించి ఇంటికి పిలిచి ఈ ఘాతుకానికి పాల్పడింది. బాధితుడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, నిందితురాలు పరారీలో ఉంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 25 ఏళ్ల మహిళకు, 44 ఏళ్ల వ్యక్తికి గత ఆరేడు సంవత్సరాలుగా వివాహేతర సంబంధం ఉంది. వీరిద్దరూ బంధువులు కూడా. అయితే, భార్యను వదిలేసి తనను పెళ్లి చేసుకోవాలని నిందితురాలు కొన్నాళ్లుగా ప్రియుడిపై తీవ్ర ఒత్తిడి తెస్తోంది. ఈ విషయమై వారి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 31 అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో న్యూ ఇయర్ స్వీట్స్ తీసుకోవడానికి ఇంటికి రావాలని ఆమె అతడిని ఆహ్వానించింది. ఇంట్లోకి వెళ్లాక, అతడిని ప్యాంటు విప్పమని చెప్పి, వంటగది నుంచి కూరగాయలు కోసే కత్తితో వచ్చి మర్మాంగంపై దాడి చేసింది. తీవ్ర రక్తస్రావంతో గాయపడిన బాధితుడు, అక్కడి నుంచి తప్పించుకుని తన ఇంటికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు అతడిని మొదట వీఎన్ దేశాయ్ ఆసుపత్రికి, ఆ తర్వాత సియోన్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న నిందితురాలి కోసం గాలిస్తున్నారు.





# హ్యాట్రిక్ కోసం ఆరాటం

## సంక్రాంతి రేస్ లో మీనాక్షి

హీరోయిన్ మీనాక్షి చౌదరి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో, అందంతో, అమాయకత్వంతో అందరి హృదయాలు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమె సంక్రాంతిని సెంటిమెంట్ గా పెట్టుకున్న విషయం తెలిసిందే. అంతేకాదు గత రెండు సంక్రాంతి సినిమాలు, వాటి ఫలితాలు చూస్తే మాత్రం నిజంగా మీనాక్షికి సంక్రాంతి సెంటిమెంట్ గా మారింది అని చెప్పడంలో సందేహం లేదు. 2024లో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్లో గుంటూరు కారం సినిమాలో హీరోయిన్ గా నటించి మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది . ఇటు అనిల్ రావిపూడి , వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో నటించింది మీనాక్షి చౌదరి . ఈ సినిమా కూడా ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది.

తాజాగా ఆమె నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు.. నవీన్ పోలిశెట్టి హీరోగా వస్తున్న ఈ సినిమా 2026 జనవరి 14న సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి రాబోతోంది. ఇప్పటికే రెండుసార్లు సంక్రాంతి రేసులో దిగి మంచి విజయాలను అందుకున్న మీనాక్షి చౌదరి.. మళ్లీ సంక్రాంతి సెంటిమెంటును రిపీట్ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే అనగనగా ఒక రాజుతో సక్సెస్ కొట్టాలని చూస్తోంది. ఒకవేళ ఈ సినిమా గనుక మంచి విజయం సాధించిందంటే.. మీనాక్షికి సంక్రాంతి సెంటిమెంట్ కావడమే కాకుండా ప్రతి ఏడాది సంక్రాంతికి సినిమా చేసి హ్యాట్రిక్ అందుకున్న తొలి హీరోయిన్‌గా కూడా రికార్డు సృష్టిస్తుందనటంలో సందేహం లేదు. మరి మీనాక్షి చౌదరికి ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ




# మాస్ కా దాస్ లెగసీ

## పొలిటికల్ డ్రామాగా టీజర్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో నటిస్తున్న కొత్త సినిమా 'లెగసీ'. రాజకీయ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ టీజర్‌ను చూస్తే, ఇది ఒక ఇంటెన్స్ పొలిటికల్ డ్రామా అని స్పష్టంగా తెలుస్తుంది. ట్యాగ్‌లైన్ "పొలిటిక్స్ ఈజ్ పర్సనల్" ఈ సినిమా థీమ్‌ను బాగా ప్రతిబింబిస్తుంది. అధికారం, వారసత్వం, కుటుంబ బంధాలు, వాటి మధ్య జరిగే అంతరత యుద్ధాల ఆధారంగా ఈ తెరకెక్కినట్లు కనిపిస్తుంది. ఈ సినిమాలో హీరో విశ్వక్ సేన్ ఒక పొలిటీషియన్‌గా కనిపించనున్నాడు.

'రాజకీయమంటే పులిమీద సవారిలాంటిదంటారు. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?', "దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ" అంటూ పలికిన డైలాగ్స్ టీజర్‌కు హైలెట్‌గా నిలిచాయి సాయికిరణ్ రెడ్డి దైడా దర్శకత్వం వస్తున్న ఈ చిత్రాన్ని, యశ్వంత్ దగ్గుమటి, సాయికిరణ్ రెడ్డి దైడా నిర్మిస్తున్నారు. ఏక్తా రాథోడ్, రావు రమేశ్, సచిన్ ఖేడ్కర్, మురళీ మోహన్ , కేకే మేనన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ




# కామ్రేడ్‌గా ఉస్తాద్

- కొత్త లుక్ లో పవర్ స్టార్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్ లో వచ్చిన గబ్బర్ సింగ్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. బ్లాక్‌బస్టర్ గబ్బర్ సింగ్ తర్వాత, ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కోసం దర్శకుడు హరీష్ శంకర్‌తో పవన్ మరోసారి చేతులు కలిపారు. ఈ సినిమా చిత్రీకరణను డిసెంబర్ చివరి నాటికి ముగిం చి నిర్మాణానంతర పనులను పూర్తి చేస్తున్నారు. ఈ చిత్రం ఈ వేసవిలో విడుదల కానుందని నిర్మాతలు తాజాగా ధృవీకరించారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని విడుదల చేసిన పోస్టర్‌లో పవన్ లుక్ ఆకట్టుకుంది. అందులో పవన్ కళ్యాణ్ ఒక వీధిలో నడుస్తూ తనదైన స్టైల్ లో యాటిట్యూడ్ ని చూపిస్తున్నాడు. భుజంపై హ్యాండ్‌గన్, చేతిలో పాతకాలపు క్యాసెట్ రేడియోతో ఉన్న ఈ లుక్ తిరిగి మరోసారి గబ్బర్ సింగ్ వైబ్స్ ని రీక్రియేట్ చేస్తోంది. పాతకాలపు స్టైల్ తో కనిపిస్తున్నా కానీ, ఈసారి పవన్ మాఫియాను రౌడీలను డీల్ చేసే విధానం వేరే లెవల్ లో ఉంటుందని అర్థమవుతోంది. పవన్ ని ఇలా చూడగానే, ఎర్ర చొక్కా తొడిగి హ్యాండ్ గన్ పట్టాడు.. ఉస్తాద్ ఏమా కథ? అంటూ అభిమానులు ఉత్సాహంగా కామెంట్ చేస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. ఇక తాజాగా పవన్ కల్యాణ్ మరో చిత్రానికి సైన్ చేశారు.. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో నటించనున్నారు.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ

# కొత్త సంవత్సరంలో.. సరికొత్త చందమామ



**సినిమా డెస్క్, ఆంధ్రప్రభ:** కాజల్ అగర్వాల్.. చందమామగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ కాటుక కళ్ళ సుందరి ఎప్పటికప్పుడు తన అందంతో అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకున్న కాజల్ అగర్వాల్ సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. ఇదిలా ఉండగా నూతన సంవత్సరం సందర్భంగా కొత్త సంవత్సరంలో ఎలా ఉండబోతోంది అనే విషయాన్ని ముందుగానే ప్రకటిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఇం స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకున్న కాజల్ అగర్వాల్.. అందులో కొత్త ఏడాదిలో ఇలా ఉండబోతున్నాను అన్నట్టుగా కొన్ని రకాల ఫోటోలను పంచుకుంది.అందులో బెడ్ పై పడుకొని లాప్టాప్ ముందు పెట్టుకుని ఒక ఫోటో షేర్ చేయగా.. మరొక ఫోటోలో మిర్రర్ ముందు స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చింది మరికొన్ని ఫోటోలలో మేకప్ వేసుకుంటున్నట్టు.. ఇంకొన్ని ఫోటోలలో అందంగా తన మేకోవర్ ను రివీల్ చేసి ఈ కొత్త సంవత్సరం తన నటనతో మరింత బిజీగా మారనున్నట్లు ప్రకటించింది. మొత్తానికైతే కొత్త సంవత్సరం వేళ తన సరికొత్త మేకోవర్ తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది కాజల్ అగర్వాల్. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో కాజల్ అగర్వాల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# యుద్ధ వీరుడిగా నిఖిల్

## స్వయంభు లుక్ అదుర్స్

**సినిమా డెస్క్, ఆంధ్రప్రభ:** కార్తికేయ 2 మూవీతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ ను సొంతం చేసుకున్నాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్. అందుకే ఆ క్రేజ్ ను నిలబెట్టుకోవాలని విపరీత ప్రయత్నాలు చేస్తున్నారు నిఖిల్. ప్రస్తుతం నిఖిల్ చేతిలో రెండు సినిమాలుండగా వాటిలో స్వయంభు మూవీ ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫిబ్రవరి 13న ఈ సినిమా రిలీజ్ కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. యోధుడి లుక్ లో నిఖిల్ తాజాగా న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ సరికొత్త పోస్టర్ ను రిలీజ్ చేస్తూ విడుదల తేదీ విషయంలో మరోసారి క్లారిటీ ఇచ్చారు. ఈ పోస్టర్ లో నిఖిల్ యోధుడి లుక్ లో గుర్రాన్ని నడిపించుకుంటూ మరో చేతిలో కత్తి పట్టుకుని కనిపించారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో నభా నటేష్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న సంగతి తెలిసిందే. పలు విద్యలు నేర్చుకున్న నిఖిల్ అయితే ఈ మూవీ కోసం నిఖిల్ చాలా కష్టపడారనే సంగతి అందరికీ తెలిసిందే. ఈ మూవీ కోసం నిఖిల్ యుద్ధ విద్యతో పాటూ గుర్రపు స్వారీ ఇంకా చాలానే నేర్చుకున్నాడు. పైగా ప్రత్యేకంగా స్వయంభు కోసం నిఖిల్ యుద్ధవీరుడి లుక్ కోసం మేకోవర్ కూడా అయ్యాడు. పవర్‌ఫుల్ వారియర్ గా కనిపించడం కోసం నిఖిల్ తన డైట్ ను కూడా మార్చుకుని ఎంతో కష్టపడ్డాడు

